Prajasakthi (East Godavari Edition) Dt: 27/02/14

# అపజయాల పాఠాలతోనే విజయాలు



సదస్సులో మాట్లాడుతున్న రెడ్డి

ప్రజాశక్తి_కాకినాడ

అపజయాల పాఠాలతోనే విజయాలు సాధ్యమౌతాయని హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్టు మేనేజింగ్ డైరెక్టర్ ఎన్‌విఎస్.రెడ్డి అన్నారు. సూరంపాలెంలోని ఆదిత్య గ్లోబల్ బిజినెస్ స్కూల్ గౌరవ బోర్డ్ మెంబర్‌గా సలహాలందిస్తున్న ఆయన బుధవారం క్యాంపస్‌ను సందర్శించారు. మేనేజ్‌మెంట్, ఇంజనీరింగ్ విద్యార్థులతో ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మైక్రోసాఫ్ట్ సిఇఒ గా ఎంపికైన ఐటి దిగ్గజం నాదెళ్ల సత్య నుంచి సభ్యసమాజం తలదించుకునేలా 'నిర్భయ' పై జరిగిన ఘాతుకం వరకూ అనేక విషయాలను ఆయన వివరించారు. క్రమశిక్షణతో కూడిన విజ్ఞానార్జనాన్ని విద్యార్థులు అందుకోవాలని ఆయన కోరారు. రూ.14,132 కోట్లతో నిర్మించే హైద్రాబాద్ మెట్రోరైల్ ప్రొజెక్ట్ వివరాలను, ఆ ప్రణాళిక కార్యరూపం దాల్చిన తరువాత వచ్చే లాభాలను వారికి వివరించారు. విద్యుత్‌ను పొదుపు చేయవలసిన ఆవశ్యకతను వివిధ ఉదాహరణలతో విద్యార్థులకు తెలియజేశారు. పబ్లిక్‌ప్రయివేట్ భాగస్వామ్యంతో ఆవిష్కరించగలిగిన అద్భుతాలను బెటర్ ఎయిర్ క్వాలిటీ (బిఏక్యు) ఉద్యమం వల్ల వచ్చే ఉపయోగాలను తెలిపారు. ఆయన వెంట ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ శేషారెడ్డి, వైస్‌చైర్మన్ ఎన్.సతీష్‌రెడ్డి, డైరెక్టర్ ఎన్.సుగుణారెడ్డి ఉన్నారు.